నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

దామెర, జూన్ 7 : మండలంలోని పలు గ్రామాల్లో శనివారం విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఏఈ గుర్రం రమేశ్ తెలిపారు. దామెర సబ్‌స్టేషన్ పరిధి ఓగులాపురం, దామెర, తక్కళ్లపహాడ్, ముస్త్యాలపల్లి, దమ్మన్నపేట, ల్యాదెళ్ల, సింగరాజుపల్లి, వెంకటాపురం, ఊరుగొండ పరిధిలోని ఊరుగొండ, పసరగొండ, పులుకూర్తి, దుర్గంపేట, సీతారాంపురం గ్రామాల్లో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు సరఫరా ఉండదని పేర్కొన్నారు.

'డిప్లామా'లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

నుమకొండ చౌరస్తా, జూన్ 7 : ఇంటర్ పూర్తిచేసిన విద్యార్థులు రెండేళ్ల డీఈఐఈడీ(డిప్లామా ఇన్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్), డీపీఎస్ఈ(డిప్లామా ఇన్ ప్రీ స్కూల్ ఎడ్యుకేషన్) ప్రవేశ పరీక్షకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు డీఈవో అబ్దుల్ హై తెలిపారు. 17 ఏళ్లు నిండిన అభ్యర్థులు ఈ నెల 30లోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. జూలై 10న పరీక్ష ఉంటుందని తెలిపారు.

చెక్‌పోస్టు ఏర్పాటు

ఖానాపురం, జూన్ 7: మండలకేంద్రం శివారులోని పెట్రోల్ పంపు ఎదుట పోలీసుల ఆధ్వర్యంలో శుక్రవారం చెక్‌పోస్టు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా హెడ్‌కానిస్టేబుల్ కుమారస్వామి మాట్లాడుతూ గోవుల అక్రమ రవాణాను అరికట్టేందుకు చెక్‌పోస్టు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

ఆవు అపహరణ

హసన్‌పర్తి, జూన్ 7: ఆవు అపహరణకు గురైన ఘటన అనంతసాగర్‌లో వెలుగుచూసింది. సీఐ సురేశ్ కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన వట్టె జయప్రకాశ్‌రెడ్డి గత నెల 19న తన ఆవును ఇంటి వద్ద కట్టేశాడు. తెల్లవారేసరికి ఆవును గుర్తుతెలియని వ్యక్తులు అపహరించారు. ఎంత వెతికినా ఫలితం లేకపోవడంతో శుక్రవారం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు.

'మీసేవ' సెంటర్లలో తనిఖీ

నర్సంపేట, జూన్ 7: పట్టణంలోని మీసేవ సెంటర్లలో ఎక్కువ డబ్బులు వసూలు చేస్తున్నారనే సమాచారంతో అధికారులు శుక్రవారం ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. తనిఖీల్లో ఈడీఎం రాజ్‌కుమార్, టీఎస్‌టీఎస్ డీఎం యుగేంధర్, రాకేశ్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
WANTED
jobs Apply Now!
★Wanted Experience (M&F) Local & Kerala Teachers for Primary Hindi, English higher section Hindi Good Salary for fluent English, ELOHIM SCHOOL, Kommala, Wgl. 9390112329, 7702026999.
NTW-00

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
WARANAGAL
9182777556
9182777557
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
JANGAON
9182777565

గ్రూప్ -1 పరీక్షకు ఏర్పాట్లు పూర్తి

- రేపు పరీక్ష నిర్వహణ
- ఉదయం 10గంటలు దాటితే నో ఎంట్రీ
- కలెక్టర్ సిక్తా పట్నాయక్

హనుమకొండ, జూన్ 7 : గ్రూప్ -1 పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు హనుమకొండ కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఆదివారం ఉదయం 9 నుంచి అభ్యర్థులను పరీక్ష హాల్లోకి అనుమతిస్తారన్నారు. 10 గంటలకు గేట్లు మూసివేస్తారని,నిమిషం ఆలస్యంమైనా పరీక్షా కేంద్రంలోకి అనుమతించమని స్పష్టం చేశారు. అభ్యర్థులు హాల్ టికెట్‌తో పాటు కలర్ ఫొటో, ఒరిజినల్ ఆధార్ కార్డ్, డ్రైవింగ్ లైసెన్స్, ఉద్యోగి గుర్తింపు కార్డు, ఓటర్ గుర్తింపు కార్డుల్లో ఏదైనా ఒకటి తప్పనిసరిగా తీసుకొని రావాలని సూచించారు. హాల్‌టికెట్‌లో ఫొటో సరిగ్గా కనిపించకపోతే 3 కలర్ ఫొటోలతో హాల్‌టికెట్‌పై గెజిటెడ్ సంతకం చేయించుకుని రావాలన్నారు. బ్లాక్ లేదా బ్లూ బాల్ పెన్ను మాత్రమే అనుమతిస్తారన్నారు. మొబైల్ ఫోన్స్, స్మార్ట్ వాచ్, క్యాలిక్యులేటర్ ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు,

హనుమకొండ : మాట్లాడుతున్న కలెక్టర్ సిక్తా పట్నాయక్

వైట్ పేపర్స్‌ను అనుమతించమని తెలిపారు. అలాగే, కేవలం చెప్పులు మాత్రమే ధరించి రావాలన్నారు. పరీక్ష పూర్తయిన తర్వాత మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఎవరినీ బయటికి పంపమన్నారు. అదనపు కలెక్టర్ రాధికాగుప్తా అధికారులు పాల్గొన్నారు.

పరీక్షకు కట్టుదిట్టమైన భద్రత

హనుమకొండ చౌరస్తా : ఆదివారం జరుగనున్న గ్రూప్ -1 ప్రిలిమినరీ పరీక్షకు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేసినట్లు వరంగల్ సీపీ అంబర్ కిశోర్ ఝా వెల్లడించారు. పోలీస్ కమిషనరేట్ పరిధిలోని 76 సెంటర్లలో 35 వేల మంది అభ్యర్థులు పరీక్ష రాయనున్నట్లు తెలిపారు. ఒక్క నిమిషం ఆలస్యమైనా అనుమతించమని, బయోమెట్రిక్ విధానం ద్వారా అటెండెన్స్ తీసుకుంటామని, సిబ్బందికి అభ్యర్థులు సహకరించాలని ఆయన కోరారు. పరీక్ష కేంద్రాల వద్ద ఉదయం 6 నుంచి 144 సెక్షన్ అమలులో ఉంటుందని, ఎవరైనా అతిక్రమిస్తే చర్యలు తప్పవని సీపీ హెచ్చరించారు.

పరీక్షను సజావుగా నిర్వహించాలి

ఖిలావరంగల్ : ఆదివారం జరుగనున్న గ్రూప్-1 ప్రిలిమ్స్‌ను సజావుగా, నిక్షపక్షపాతంగా నిర్వహించేందుకు అధికారులు అంకితభావంతో పని చేయాలని వరంగల్ అదనపు కలెక్టర్ జీ సంధ్యారాణి అన్నారు. వరంగల్ కలెక్టరేట్‌లో ఆమె అధికారులలో సమావేశమయ్యారు. గ్రూప్-1 పరీక్షలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నిబద్ధతతో విధులు నిర్వర్తించాలన్నారు. జిల్లాలో 9092 మంది అభ్యర్థులు పరీక్షలు రాస్తున్నారని, వీరి కోసం 17 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సమావేశంలో పరీక్షల రీజినల్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ చంద్రమౌళి, రూట్ అధికారులు, ఫ్లయింగ్ స్క్వాడ్ పాల్గొన్నారు.

కలెక్టరేట్‌లో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రావీణ్య

కార్మికుల సంక్షేమ సెస్ చెల్లించాలి

ఖిలావరంగల్, జూన్ 7: ప్రభుత్వ శాఖల ద్వారా జరిగే భవన నిర్మాణాలకు తప్పనిసరిగా కార్మికుల సంక్షేమ సెస్ చెల్లించాలని వరంగల్ కలెక్టర్ ప్రావీణ్య అన్నారు. కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో శుక్రవారం ఆమె అధికారులతో సమీక్షించారు. భవనాలు, ఇతర నిర్మాణాల చట్టం ప్రకారం నిర్మాణ వ్యయంలో ఒక శాతం సెస్‌ను విధిగా తీసి సంబంధిత కార్మిక శాఖకు పంపించాలని సూచించారు. సమావేశంలో కార్మిక శాఖ డిప్యూటీ కమిషనర్ రమేశ్‌బాబు, జాయింట్ కమిషనర్ సునీత, డీటీసీపీ రత్నకుమారి, ఆర్‌అండ్‌బీ అధికారి జితేందర్ రెడ్డి, జడ్పీసీఈవో రాంరెడ్డి, గనుల శాఖ ఏడీ రవిశంకర్ పాల్గొన్నారు.

కల్తీ పాల అమ్మకాలపై చర్యలు తీసుకోవాలి

నయీంనగర్, జూన్ 7 : కల్తీ పాల అమ్మకాలపై చర్యలు తీసుకోవాలని దక్షిణాది రాష్ట్రాల వినియోగదారుల సమన్వయ సమితి అధ్యక్షుడు డాక్టర్ పల్లెపాడు దామోదర్ అన్నారు.

వినతిపత్రం అందజేస్తున్న దామోదర్

శుక్రవారం హైదరాబాద్ నారాయణగూడలోని తెలంగాణ రాష్ట్ర ఆహార కల్తీ నిరోధక శాఖ డైరెక్టర్ శివలీలాను కలిసి వినతిపత్రం అందజేశారు. వరంగల్, నల్లగొండ, మేడ్చల్, మల్కాజిగిరి, గుంటూరు జిల్లాలోని కొన్ని ప్రైవేట్ డెయిరీల్లో తయారైన పాలలో అమోనియం సల్ఫేట్ కలుపుతున్నారని, మరికొన్ని బ్రాండ్ పాలల్లో వెన్న శాతం తక్కువగా ఉండడం వల్ల నాసిరకం పాల పొడి కలుపుతున్నారని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఆయన వెంట సాంబరాజు చక్రపాణి, శంకర్, లాల్ రాసియా, సుదర్శన్, విశ్వోధర్, శివలీల పాల్గొన్నారు.

'మోసపూరిత హామీలతో కాంగ్రెస్ గెలిచింది'

వరంగల్, జూన్ 7 : లోక్‌సభ ఎన్నికల్లో అసత్య ఆరోపణలు, మోసపూరిత హామీలతో ప్రజలను మోసం చేసి కాంగ్రెస్ గెలిచిందని బీజేపీ రాష్ట్ర నాయకుడు అరూరి రమేశ్ ఆరోపించారు. శుక్రవారం హంటర్ రోడ్‌లో ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ డబ్బులు, మద్యం విచ్చలవిడిగా పంపిణీ చేసిందన్నారు. కాంగ్రెస్ పార్టీ హామీలు అమలు చేసే వరకూ పోరాటం చేస్తామన్నారు. జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ, గంటా రవికుమార్, ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండేటి శ్రీధర్, ఎమ్మెల్యేలు మార్తినేని ధర్మారావు, రాజేశ్వర్‌రావు, రాష్ట్ర నాయకులు డాక్టర్ విజయచందర్‌రెడ్డి, తాళ్లపల్లి కుమారస్వామి, కొలను సంతోష్‌రెడ్డి పాల్గొన్నారు.

ఎక్సైజ్ ఫోరం సభ్యులను సన్మానిస్తున్న టీఎన్జీవో నేతలు

ఎక్సైజ్ ఫోరానికి టీఎన్జీవోస్ సహకారం

హనుమకొండ, జూన్ 7 : ఉమ్మడి వరంగల్ జిల్లా ఎక్సైజ్ ఫోరానికి హనుమకొండ టీఎన్జీవోస్ సంపూర్ణ సహకారం అందిస్తుందని జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజేందర్ అన్నారు. శుక్రవారం అలంకార్ జంక్షన్‌లోని టీఎన్జీవోస్ భవన్‌లో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిపార్ట్‌మెంట్ ఫోరం రాష్ట్ర సమావేశం ఫోరం జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ ఆధ్వర్యంలో జ్ఞానేశ్వర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా అనంతరం ఫోరం బాధ్యులను ఆకుల రాజేందర్, కార్యదర్శి బైరి సోమయ్య, జిల్లా బాధ్యులు సన్మానించారు. రాష్ట్ర ఫోరం కార్యదర్శి అనిల్, జిల్లా ఫోరం కార్యదర్శి రవి, టీఎన్జీవోస్ జిల్లా కార్యదర్శి బైరి సోమయ్య, అసోసియేట్ అధ్యక్షుడు పుల్లూరు వేణుగోపాల్, కోశాధికారి పనికెల రాజేశ్, కేంద్ర సంఘం నాయకులు శ్యామ్ సుందర్, మొయిజ్, లక్ష్మీ పసాద్, కార్యవర్గ సభ్యులు రాజేశ్‌ఖన్నా, అనూప్ రాజ్, ప్రణయ్‌రాజ్, పృథ్వీ రాజ్, రాజీవ్‌రాజ్, శివ, ఫోరం నాయకులు విశ్వేశ్వర్, క్రాంతి కుమార్, శశికాంత్, జాన్ మోసెస్, కుత్బుద్దీన్, శ్రీనివాస్, రవి, ప్రణీత్, దీపక్ రంజిత్, భరత్ నాయక్, అన్నపూర్ణ, గంగాబాయ్ పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరిస్తున్న జిల్లా సంక్షేమాధికారి కే మధురిమ

ప్రీస్కూల్‌పై అవగాహన కల్పించాలి

హనుమకొండ, జూన్ 7 : అంగన్‌వాడీ కేంద్రాల్లో అమలవుతున్న పూర్వ ప్రాథమిక విద్య గురించి పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని జిల్లా సంక్షేమాధికారి మధురిమ సూచించారు. శుక్రవారం హనుమకొండ ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని హౌజింగ్ బోర్డు అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించారు. అంగన్‌వాడీ కేంద్రం మీ పిల్లల బంగారు భవిష్యత్తుకు సరైన పునాది పోస్టర్లను ఆవిష్కరించారు. సూపర్‌వైజర్ కవిత ఆధ్వర్యంలో చేపట్టిన బడిబాట కార్యక్రమానికి మధురిమ హాజరయ్యారు. గర్భిణులకు సీమంతం, 6 నెలల పిల్లలకు అన్నప్రసాన చేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ సరస్వతి, ఆయా స్వప్న, వినోద, ధనలక్ష్మి పాల్గొన్నారు.

విద్యుత్ స్తంభానికి ఢీకొని లారీ దగ్ధం

కరీమాబాద్, జూన్ 7: అదుపు తప్పిన లారీ విద్యుత్ స్తంభాన్ని ఢీకొని మంటల్లో పూర్తిగా కాలిపోయింది. శుక్రవారం హనుమకొండ నుంచి నాయుడు పెట్రోల్ పంపు వైపు వస్తున్న లారీ ఖిలావరంగల్ మండలం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వద్దకు రాగానే అదుపు తప్పి విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టింది.

రోడ్డుపై కాలిపోతున్న లారీ

వెంటనే మంటలు చెలరేగి లారీ పూర్తిగా కాలిపోయింది. డ్రైవర్, క్లీనర్ కిందకు దూకడంతో ప్రాణనష్టం జరుగలేదు. ఫైర్ సిబ్బంది వచ్చి మంటలను అదుపులోకి తెచ్చారు. పోలీసులు ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు.

దాడి చేసిన వ్యక్తిపై కేసు

హసన్‌పర్తి, జూన్ 7: దాడి చేసిన వ్యక్తిపై శుక్రవారం కేసు నమోదైనట్లు సీఐ సురేశ్ తెలిపారు. నాగారం గ్రామానికి చెందిన మేకల రాకేశ్(29) తన చిన్నమ్మ దశదినకర్మకు గురువారం వెళ్లాడు. సాయంత్రం 4 గంటల సమయంలో అతడు తన బైక్‌లోని ట్యాంక్ కవర్‌లో రూ. 8500 పెట్టాడు. ఈ క్రమంలో మేకల సుమన్ అందులో నుంచి రూ. 500 తీసి ఖర్చు చేసినట్లు రాకేశ్‌కు చెప్పాడు. తనకు తెలియకుండా డబ్బులు ఎందుకు తీశావని రాకేశ్ ప్రశ్నించాడు. దీంతో పక్కనే ఉన్న మేకల సురేందర్ కలుగచేసుకొని రాకేశ్‌ను బూతులు తిట్టాడు. అంతటితో ఆగకుండా దారి వెంట వెళ్తున్న వ్యక్తి వద్ద ఉన్న గొడ్డలిని లాక్కొని రాకేశ్‌పై దాడి చేశాడు. ఈ ఘటనలో రాకేశ్ తలకు తీవ్ర గాయమైంది. వెంటనే అతడిని ఎంజీఎం దవాఖానకు తరలించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

వృద్ధురాలి నేత్రదానం

కాశీబుగ్గ, జూన్ 7 : హనుమకొండ జిల్లాలోని అమరావతి నగర్ నివాసి చలుమల కృష్ణమ్మ(85) అనారోగ్యంతో శుక్రవారం మరణించింది. ఆమె కుమారులు మధుసూదన్‌రెడ్డి, శంకర్‌రెడ్డి అనుమతితో తెలంగాణ నేత్ర, అవయవ, శరీర దాతల అసోసియేషన్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు మల్లారెడ్డి ఆధ్వర్యంలో వరంగల్ ప్రాంతీయ నేత్ర వైద్యశాల సిబ్బంది, ఎల్‌వీ ప్రసాద్ నేత్ర సేకరణ నిపుణుడు లక్ష్మణ్ సమక్షంలో కృష్ణమ్మ నేత్రాలను సేకరించారు. కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు సతీశ్‌రెడ్డి, శంకర్‌రావు యాదవ్, ఉపేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

అధిక ఫీజులను అరికట్టాలని డీఈవోకు వినతి

హనుమకొండ చౌరస్తా, జూన్ 7: జిల్లాలోని కార్పొరేట్ విద్యాసంస్థల్లో అధిక ఫీజులు అరికట్టాలని డీఈవో అబ్దుల్ హైకి టీఎస్ఎఫ్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. సిటీ ప్రెసిడెంట్ నాగారం తేజ, జనరల్ సెక్రటరీ వరికుప్పల సాంబరాజు, సెక్రటరీ అంబాల హరికుమార్, బన్నీ పాల్గొన్నారు.

విద్యార్థులకు యూనిఫాం పంపిణీ

సంగెం, జూన్ 7 : ప్రభుత్వ పాఠశాలలు పునఃప్రారంభం రోజే విద్యార్థులకు యూనిఫామ్ పంపిణీ చేస్తామని డీఆర్‌డీవో కౌసల్యాదేవి అన్నారు. సంగెంలోని ఎమ్మార్సీ కార్యాలయంలో శుక్రవారం విద్యార్థుల యూనిఫామ్స్‌ను ఎంఈవో విజయ్‌కుమార్‌కు అందజేశారు. అదనపు డీఆర్‌డీవో రేణుకాదేవి, డీపీఎం భవాని, జేడీఎం అంజనీదేవి, ఎంపీడీవో రవీందర్, ఏపీఎం కిషన్, ఎంఎన్‌వో నర్సింహాచారి, శాంతి మండల సమాఖ్య అధ్యక్ష, కార్యదర్శులు కల్యాణి, రాజమణి పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి కాలనీవాసుల చేయూత

చెన్నారావుపేట, జూన్ 7: మండలకేంద్రానికి చెందిన పల్లకొండ ఐలయ్య ఇటీవల వడదెబ్బతో మృతి చెందగా బాధిత కుటుంబానికి ఆదర్శ కాలనీ వాసులు శుక్రవారం రూ.10 వేల నిత్యావసర సరుకులను అందజేశారు. ఇల్ల సూరయ్య, గొడిశాల సురేందర్, కాలె రాములు, కోరె రవి, ముదురు రమేశ్, కంది నారాయణరెడ్డి, రవీందర్, రమేశ్, ముత్యం రాజు పాల్గొన్నారు.

'మిషనరీల ఆస్తులను అమ్మినా, కొన్నా నేరమే..'

హనుమకొండ చౌరస్తా, జూన్ 7 : మిషనరీలకు సంబంధించిన ఆస్తులను అమ్మినా, కొన్నా నేరమేనని ట్రైసిటీ క్రిస్టియన్ ఫెలోషిప్ ప్రెసిడెంట్ జాన్ మార్కండేయ హెచ్చరించారు. శుక్రవారం హనుమకొండ ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడారు. మిషన్ హాస్పిటల్‌కు ఆనుకొని ఉన్న భూమిని ఆల్ సెయింట్స్ పబ్లిక్ స్కూల్ పీఏబీసీ నెల్లూరు నుంచి లీజుకు 1998లో తీసుకున్నారని, ఆ భూమి కేవలం స్కూల్ కోసం మాత్రమే వాడుకోవాలన్నారు. సమావేశంలో చైర్మన్ దామెర ఐజాక్, విద్యాకర్, ప్రసంగి, ఇమాన్యుయేల్, వినయ్‌కుమార్, కిరణ్ పాల్గొన్నారు.

తాగునీరు సరఫరాకు ప్రణాళికలు : కలెక్టర్

హనుమకొండ, జూన్ 7 : గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల అవసరాల మేరకు తాగునీరు అందించేందుకు ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తున్నదని, ఈ మేరకు సర్వే చేస్తున్నట్లు కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్‌లో ఆమె మాట్లాడుతూ జిల్లాలో అన్ని గ్రామాల్లో సర్వే జరుగుతున్నదని, ప్రతి ఇంటికీ వెళ్లి నల్లా ఉందా? ఎన్ని రోజులకోసారి నీళ్లు వస్తున్నాయి? నీళ్లు సరిపోతున్నాయా? స్వచ్ఛమైన నీరు అందుతుందా? తదితర విషయాలను తెలుసుకోనున్నట్లు తెలిపారు. ప్రతి మనిషికి రోజుకు 40 లీటర్ల నీటిని అందించడం సర్కారు బాధ్యత కావడంతో ఈ సర్వే అనివార్యమైందని తెలిపారు. గ్రామపంచాయతీ కార్యదర్శి నేతృత్వంలో సిబ్బంది సర్వే చేపడుతారని తెలిపారు. సర్వే వివరాలను ప్రత్యేకంగా రూపొందించిన యాప్‌లో పొందుపర్చాలని ఆమె సూచించారు. సర్వే పది రోజుల్లో పూర్తి చేయాలన్నారు. సమావేశంలో డీఆర్‌డీవో నాగ పద్మజ పాల్గొన్నారు.

మాల్దీవుల కౌన్సిల్ సభ్యుల పర్యటనకు ఏర్పాట్లు చేయాలి

వరంగల్, జూన్ 7 : నగర అభివృద్ధిపై అధ్యయనం చేసేందుకు వస్తున్న మాల్దీవుల దేశం కౌన్సిల్ సభ్యుల పర్యటనకు విస్తృత ఏర్పాట్లు చేయాలని బల్దియా అదనపు కమిషనర్ అనీసుర్ రషీద్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం బల్దియా ఉన్నతాధికారులతో సమావేశం నిర్వహించి, మాట్లాడారు. ఆ దేశ కౌన్సిల్ సభ్యులు మోడల్ వైకుంఠధామం, ఎఫ్ఎస్‌టీపీ, ఎస్‌టీపీ, సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్‌లపై అధ్యయనం చేస్తారన్నారు. ఈ నెల 17 నుంచి 19 వరకు నగరంలో పర్యటించనున్నట్లు తెలిపారు. సమావేశంలో ఎస్ఈ కృష్ణారావు, సీఎంహెచ్‌వో డాక్టర్ రాజేశ్, సిటీ ప్లానర్ వెంకన్న, హెచ్‌వో రమేశ్, ఈఈ సంజయ్‌కుమార్ పాల్గొన్నారు.

దోమల నివారణకు ప్రత్యేక చర్యలు

వరంగల్, జూన్ 7 : దోమల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని బల్దియా బయాలజిస్ట్ మాధవరెడ్డి అన్నారు. ప్రతి శుక్రవారం డ్రైడేగా పాటించాలని నగర ప్రజలను కోరారు. శుక్రవారం అన్ని డివిజన్లలో దోమల నివారణకు ఎంఎల్ ఆయిల్ స్ప్రే చేశారు. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో హెల్త్ ఇన్‌స్పెక్టర్లు బలభద్ర రవి, మధుకర్, హెల్త్ అసిస్టెంట్లు రమేశ్, ప్రకాశ్, సంపత్, శ్యామ్, శివకుమార్, శ్రవణ్‌కుమార్, మల్లేశం, శ్రీనివాస్, పాశం రవి పాల్గొన్నారు.

సమస్యలు పట్టించుకోని ప్రత్యేకాధికారులు

చెన్నారావుపేట, జూన్ 7: గ్రామాల్లో నెలకొన్న సమస్యలను ప్రత్యేకాధికారులు పట్టించుకోవడం లేదని వైస్ ఎంపీపీ కంది కృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం జరిగిన చివరి మండల సర్వసభ్య సమావేశంలో ఆయన పాల్గొని, మాట్లాడారు. సర్పంచ్‌ల పాలన ముగిసిన తర్వాత ప్రభుత్వం ప్రత్యేక అధికారులను నియమించినప్పటికీ నిధులు అందక పాలన కుంటుపడిందన్నారు. సమావేశంలో ఎంపీపీ విజేందర్, జడ్పీటీసీ పత్తినాయక్, తహసీల్దార్ ఫణికుమార్, ఎంపీడీవో గోవిందరావు, ఎంపీవో శ్రీధర్‌రాజు పాల్గొన్నారు.

ఫైర్‌సేఫ్టీ నిబంధనలు పాటించాలి

ఖానాపురం, జూన్ 7: రైస్ మిల్లులు, పెట్రోల్ పంపులు, మాల్స్, సినిమా హాళ్లలో విధిగా ఫైర్ సేఫ్టీ నిబంధనలు పాటించాలని నర్సంపేట ఎఫ్ఎస్‌వో జైపాల్‌రెడ్డి సూచించారు. శుక్రవారం ఆయన బుధరావుపేట శ్రీనివాస రైస్‌మిల్లులో ఫైర్ సేఫ్టీపై మాక్‌డ్రిల్ నిర్వహించారు. అనుకోకుండా అగ్ని ప్రమాదాలు జరుగుతాయని, అందుకు అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రమాదం జరిగినప్పుడు ఎలా వ్యవహరించాలో ఫైర్ సిబ్బంది మిల్లు సిబ్బందికి వివరించారు.

అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలి

ఖానాపురం, జూన్ 7: అమ్మ ఆదర్శ పాఠశాలల అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని మండల స్పెషలాఫీసర్ అశోక్‌కుమార్ అన్నారు. శుక్రవారం ఆయన దబీర్‌పేట, అశోక్‌నగర్, కీర్యతండా, చిలుకమ్మనగర్, చిలుకమ్మతండా, పర్వతండాలోని ప్రభుత్వ పాఠశాలల్లో పనులను ఏఈ శోభన్‌తో కలిసి పరిశీలించారు. పాఠశాలల ప్రారంభానికి ముందే పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఆయన వెంట ఎమ్మార్సీ సిబ్బంది వీరమళ్ల శశిధర్ ఉన్నారు.

'రైల్వే మంత్రి పదవి కేటాయించాలి'

కాజీపేట, జూన్ 7 : ఎన్‌డీఏ ప్రభుత్వంలో తెలంగాణకు రైల్వే మంత్రి పదవి కేటాయించాలని తెలంగాణ రైల్వే ఎంప్లాయీస్ జేఏసీ కన్వీనర్ దేవులపల్లి రాఘవేందర్ డిమాండ్ చేశారు. కాజీపేటలో శుక్రవారం సమావేశం ఏర్పాటు చేశారు. జేఏసీ చైర్మన్ కొండ్ర నర్సింగరావు, కోకన్వీనరులు రేండ్ల రమేశ్, చింత తిరుపతి, కేఎన్ రావు, తప్పెట సారయ్య, వైస్ చైర్మన్లు రమేశ్, జిట్టా రాజలింగం, భాస్కర్, లక్ష్మీనారాయణ, మాణిక్యం, రమణ పాల్గొన్నారు.

ప్రతి విద్యార్థికి వైద్య పరీక్షలు చేయాలి

గిర్మాజీపేట, జూన్ 7: జిల్లావ్యాప్తంగా ఉన్న అన్ని పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులందరికీ విధిగా వైద్య పరీక్షలు చేయాలని డీఎంహెచ్‌వో వెంకటరమణ సూచించారు. డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ ప్రకాశ్, ఆర్‌బీఎస్‌కే వైద్యాధికారుల ఆధ్వర్యంలో మొబైల్ హెల్త్‌టీంలకు 14 రకాల పరికరాలతో కూడిన టూల్‌కిట్లను శుక్రవారం పంపిణీ చేశారు. మొబైల్ టీమ్స్‌లోని డాక్టర్లు, సిబ్బంది నిరంతరం సేవలందిస్తూ సమస్యాత్మక వ్యాధులు కలిగిన విద్యార్థులను గుర్తించి దవాఖానకు రెఫర్ చేయాలని డీఎంహెచ్‌వో ఆదేశించారు. కార్యక్రమంలో డిప్యూటీ డెమో అనిల్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

'పెండింగ్ రెమ్యూనరేషన్ చెల్లించాలి'

హనుమకొండ చౌరస్తా, జూన్ 7 : ఇంటర్ పేపర్ వ్యాల్యుయేషన్ క్యాంప్ ఉమ్మడి వరంగల్ (వరంగల్, హనుమకొండ, ములుగు, జయశంకర్ భూపాలపల్లి, జనగామ మహబూబాబాద్) జిల్లాల సిబ్బందికి పెండింగ్ రెమ్యునరేషన్ వెంటనే చెల్లించాలని అధ్యాపకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు డీఐఈవో గోపాల్‌కు టీజీజేఎల్ ఏ-475 ఆధ్వర్యంలో అధ్యాపకులు వినతి పత్రం అందజేశారు.

నీట్ ర్యాంకర్‌కు సన్మానం

హసన్‌పర్తి, జూన్ 7 : నీట్-2024 ఫలితాల్లో ఆలిండియా రెండో ర్యాంక్ సాధించిన లావుడ్యా శ్రీరామ్‌నాయక్‌ను ఎల్లాపూర్‌లోని ఎస్పీఆర్ పాఠశాలలో స్కూల్ డైరెక్టర్ గౌరిశెట్టి జగన్మోహన్ శుక్రవారం ఘనంగా సన్మానించారు. ములుగు జిల్లాలోని మధ్య తరగతి కుటుంబం నుంచి వచ్చిన శ్రీరామ్ ఎస్పీఆర్ పాఠశాలలో ఏడు నుంచి పదో తరగతి వరకు చదివినట్లు తెలిపారు. హైదరాబాద్‌లో ఇంటర్ పూర్తి చేసిన అతడు నీట్‌లో మంచి ర్యాంక్ సాధించడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శేషగిరిరావు పాల్గొన్నారు.

శ్రీరామ్‌ను సన్మానిస్తున్న స్కూల్ డైరెక్టర్ జగన్మోహన్

చేప మందును వినియోగించుకోవాలి

గిర్మాజీపేట, జూన్ 7: మృగశిర కార్తె సందర్భంగా బట్టలబజార్‌లో ఉబ్బసం(అస్తమా) వ్యాధి నివారణకు శనివారం ఉచితంగా పంపిణీ చేయనున్న చేప మందును వరంగల్ నగర ప్రజలు వినియోగించుకోవాలని దేవరకొండ చంద్రమౌళి సన్ ఆయుర్వేదిక్ స్టోర్ ప్రొప్రైటర్ దేవరకొండ జ్ఞానేశ్వర్ కోరారు. నేడు ఉదయం 9 సాయంత్రం 4 గంటల వరకు ఉచితంగా పంపిణీ చేస్తామన్నారు.

డీసీసీబీ కొత్త డిపాజిట్ పథకం

పరకాల